హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫొంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. ఇత్తడి సర్పము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 4: మోషే, ఇశ్రాయేలీయుల చరిత్ర గురించి పరిచయము

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాలు నెరవేరు సమయం వచ్చింది. అబ్రాహాము సంతానము ఐగుప్తు దేశములో అధికంగా విస్తరించింది. దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశానికి ఇశ్రాయేలీయులు తిరిగి వెళ్ళవలసిన సమయం వచ్చింది. ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు ఇశ్రాయేలీయులు చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరమైనది.

ఇశ్రాయేలీయులను పంపించుమని మోషే ఫరోను అడగడం ద్వారా మన పాఠములు ప్రారంభమై మోషే మరణముతో పూర్తి అవుతాయి. మోషే జీవితంలోని 40 సంవత్సరములు ఇందులో చాలా విపులంగా గా వివరించబడ్డాయి. ఈ విషయాలన్నీ మోషేచేత వ్రాయబడ్డాయి.

ఐగుప్తు దేశం మీద పది తెగుళ్ళు, ఎర్ర సముద్రమును పాయలుగా చేయుట, మన్నా కురిపించుట, బండలో నుండి నీరు పంపుట వీటన్నింటిలో దేవుడు వారికి తోడుగా ఉండి నడిపించాడు అని మనము గ్రహించవచ్చు.

ఏ విధముగా జీవించాలి అనే విషయాన్ని దేవుడు పది ఆజ్ఞల ద్వారా మోషేకు వివరించాడు. కాని ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞలను అనేకమార్లు అతిక్రమిస్తూ, ప్రభువును విశ్వసించని వారుగా ఉన్నారు. వారి అవిధేయత వలన 40 సంవత్సరములు వారు అరణ్యములోనే తిరుగులాడ వలసి వచ్చింది. మోషే తన మరణానికి ముందు కూడా ప్రభువుకు విధేయులుగా ఉండమని ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు. మోషే మంచి నాయకుడు, కానీ కాదేషు దగ్గర చూపిన అవిధేయత వలన వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేకపోయాడు.

ఈ పాఠాలన్నింటిలో దేవుని స్వభావమును, ఆయన ఆజ్ఞలు కట్టడలు గురించి మనము తెలుసుకుంటాము.

- దేవుని నమ్మకత్వం - తన జనులకు చేసిన వాగ్దానములు నెరవేర్చుట (1వ పాఠము)
- దేవుని శక్తి - తెగుళ్ళు - ఎర్ర సముద్రమును దాటించుట (2, 4 పాఠములు)
- దేవుని ప్రేమ, వాత్సల్యము - అరణ్యములో అవసరములు తీర్చుట (5, 6 పాఠములు)
- దేవుని పరిశుద్ధత - సీనాయి పర్వతం (7, 8 పాఠములు)
- దేవుని కోపము - పాపమును శిక్షించుట (9, 10 పాఠములు)
- దేవుని దయ - పస్కా పండుగ, సర్పమును పైకి ఎత్తుట (3,11 పాఠములు)

ప్రభువు యొక్క అద్భుత కార్యాలను చూచే ఆధిక్యత ఇశ్రాయేలీయులకు దొరికింది. ఇశ్రాయేలీయులు ఇవన్నీ చూచి ప్రభువును ప్రేమించడానికి బదులుగా ఎంతగానో తిరగబడటం మనము చూస్తాము. మానవ హృదయము యొక్క చెడుతనము దీనిని బట్టి గ్రహించవచ్చు.దేవుడు మన యెడల చూపిస్తున్న ప్రేమకు ప్రతిగా మనము ఎంతో విధేయులమై జీవించాలి అని పిల్లలకు నేర్పించాలి. దేవుని గురించి తెలిసి కూడా ఆయన నుండి దూరముగా వెళ్లడం ఎంతో భయంకరమైన విషయం.

# అధ్యాయము 2:   ఇత్తడి సర్పము

సంఖ్యా. 21:4-9; యోహాను 3 :14-15, 1 కొరింథీ. 10:9

**ఉద్దేశము**:

మీకు ప్రతి విషయానికి గొణుగు కొనే అలవాటు ఉందా? స్కూల్ కి వెళ్లాలంటే గొణగడం, ఇంటికి వచ్చిన తరువాత బోర్ కొడుతుందని, డిన్నర్ నచ్చలేదు అని, టీవీ చూస్తూ ఉంటే పడుకోమన్నారు అని, ప్రతి విషయానికి కొందరు గొణుగుతుంటారు. మనమందరము ఏదో ఒక విషయానికి గొణుగు కుంటాము. కాని ప్రతి విషయములో కృతజ్ఞత కలిగి ఉండాలని బైబిల్ మనకు బోధిస్తుంది (1థెస్స 5 :18). దేవుడు చేస్తున్న ఉపకారములకు ప్రతి దినము మనము కృతజ్ఞత కలిగి ఉంటున్నామా? ఇశ్రాయేలీయులు కృతజ్ఞత లేనివారు అని మనము చూసాము. వారి సణుగులు గొణుగులు వలన వారికి ఎంత పెద్ద ప్రమాదం ఎదురైందో మనము చూద్దాము.

**నేపథ్యము**: ఇశ్రాయేలీయులు ఎన్నోసార్లు గొణగడం మనము చూశాము. మాంసాహారం కోసం వారు బిగ్గరగా ఏడ్చినట్లు చూశాము. దేవుడు ఇచ్చిన మన్నాతో సంతృప్తి చెందక ఐగుప్తులో వారుతినిన ఆహారము గుర్తు తెచ్చుకుని వారు ఏడ్చారు ( సంఖ్యా. 11). వారి గుడారము చుట్టూ దేవుడు పూరేళ్లు కురిపించి, వారు ఏరుకుని వండుకొని తినునట్లు చేశాడు. వారు మొదట్లో సంతోషంగా తిన్నారు కానీ దేవుడు వారి అత్యాశవలన అనారోగ్యానికి గురై కొందరు మరణించునట్లు దేవుడు చేశాడు. ఇంకా అనేక సమయాలలో ఇశ్రాయేలీయులు గొణిగారు. మీకు గత వారం జరిగిన విషయం గుర్తుందా?

**గతవారము**: వారు ఏ విషయంలో గొణుగుకున్నారు? ఐగుప్తు నుండి కనాను దేశమునకు అనవసరంగా వచ్చాము అని బాధపడ్డారు. దేవుడు తమకు తోడుగా ఉండి శత్రువులపై విజయము దయచేస్తాడు అని నమ్మలేకపోయారు. ఇశ్రాయేలీయుల వలె సణుగకుడి అని 1 కొరింథీ 10:10 లో వ్రాయబడింది. వారియెడల ఎంతో ప్రేమ దయ చూపించినప్పటికి వారు అలా ప్రవర్తించడం దేవునికి ఆగ్రహాన్ని కలిగించింది. ఇశ్రాయేలీయులు కృతజ్ఞత గలవారై తమ అవసరాల నిమిత్తం దేవునిపై ఆధారపడవలసింది కాని వారు అలా చేయలేకపోయారు.

**ఇశ్రాయేలీయులు మరల సణుగుకొనుట** : ఇశ్రాయేలీయులు వెనుకకు తిరిగి అరణ్య మార్గముగా తమ ప్రయాణం కొనసాగించారు. ఆ ప్రయాణములో 20 సంవత్సరముల వయస్సు పై బడిన వారందరూ చనిపోయారు. మోషే మిర్యాము అహరోను కూడా చనిపోయారు (సంఖ్యా. 21:28, 29). దేవుడు చెప్పినట్లుగానే వారికి జరుగుతున్నాయి. చివరకు దేవుడు చెప్పిన 40 సంవత్సరముల కాలము ముగియ బోతోంది, కాని 40 సంవత్సరములు అరణ్యములో తిరుగులాడుతూ ప్రయాణం చేయుటవలన ఇశ్రాయేలీయులు అలసట చెంది విసిగిపోయారు. మరల దేవునిపై సణుగుటకు మొదలుపెట్టారు. వారు మోషే వైపు తిరిగి - "ఐగుప్తులోనుండి మీరు మమ్మును ఎందుకు రప్పించితిరి? ఇక్కడ ఆహారం లేదు, నీళ్లు లేవు చవి సారములు లేని ఈ అన్నము మాకు అసహ్యమైనది అని గొణిగారు. ఎంత భయంకరం! దేవుడు వారి అవసరాలు అన్నింటినీ తీరుస్తూ వచ్చాడు. వారి వస్త్ర ములు పాతబడలేదు చినిగి పోలేదు అయినా తమకు ఏమీ లేదని అబద్ధాలు చెబుతున్నారు. త్వరలో వాగ్దాన భూమిలో ప్రవేశించబోతున్నందుకు వారెంతో కృతజ్ఞతతో ఎదురు చూడవలసింది కానీ ఎప్పటివలె వారి సణుగుటకు మొదలుపెట్టారు. మన్నా తిని విసిగిపోయారు, కనుక రుచికరమైన ఆహారం కావాలి అని వారు కోరుకున్నారు. దేవదూతల ఆహారమైన మన్నాను దేవుడు వారికి సమకూర్చినప్పటికి వారు సంతృప్తి చెందలేకపోయారు.

**దేవుని శిక్ష**: తిరిగి వారు సణుగు కొనుట చూచి దేవుడు ఎంతగానో ఆగ్రహంతో నిండిపోయి వారికి తగిన శిక్ష విధించాలి అనుకున్నాడు. అప్పుడు దేవుడు విషపూరితమైన సర్పములను పంపించాడు. దేవుడు ఒక వేళ కొన్నివేల సర్పములను పంపి ఉండవచ్చు. వారు తప్పించుకోవడానికి కూడా వీలుకాలేదు. ఆ సర్పములను చూచి ఇశ్రాయేలీయులు ఎంతగానో భయపడి ఉంటారు. వాటిని తమ గుడారముల లోనికి రాకుండా చంపడానికి ఎంతగానో ప్రయత్నించి ఉండవచ్చు కాని ఆ సర్పములు కరవడం వలన అనేకులు చనిపోయారు. ఎంత దుఃఖకరమైన సంఘటన!

**దేవుని దయాగుణము**: అప్పుడు ప్రజలు మోషే దగ్గరకు వచ్చి - "మేము ప్రభువునకు విరోధముగా మాటలాడి పా-

పము చేసితిమి. దేవుడు మా మధ్యనుండి ఈ సర్పములను తొలగించునట్లు ఆయనను వేడుకొనుము" అని చెప్పారు. అప్పుడు మోషే ఇశ్రాయేలీయుల కొరకు ప్రార్థన చేయగా ప్రభువు మోషేతో - "నీవు తాపకరమైన సర్పము వంటి ప్రతిమను చేయించి స్తంభం మీద పెట్టుము. అప్పుడు కరవబడిన ప్రతివాడును నావైపు చూచి బ్రతుకును" అని చెప్పాడు. అప్పుడు మోషే ఇత్తడి సర్పము ఒకటి చేయించి స్తంభముమీద దానిని పెట్టాడు. అప్పుడు పాము చేత కరవ బడిన ప్రతివాడు ఆ ఇత్తడి సర్పమును నిదానించి చూచినందువలన బ్రతికాడు. దేవుడు వారు తన మాటలను లక్ష్య పెడతారా లేదా అని వారిని పరీక్షించాడు. ఆ సర్పమును చూచిన ప్రతి ఒక్కరు ఆ సర్పముల విషం నుండి ప్రత్యేకించబడ్డారు. ఇత్తడి సర్పము కాదుగాని , దేవుని అద్భుతమైన శక్తి ఇశ్రాయేలీయులను బ్రతికించింది.

**సందేశము** : ప్రభువైన యేసు ఈ భూమి మీద జీవించినప్పుడు నీకోదేము అను వ్యక్తి వచ్చి పరలోకమునకు ఏలాగున వెళ్ళగలను అని యేసును అడిగాడు. అప్పుడు యేసు మోషే చేయించిన ఇత్తడి సర్పము గురించి చెప్పాడు. యేసు నీకోదేముతో - "అరణ్యములో మోషే సర్పము ఏలాగు ఎత్తెనో ఆలాగే విశ్వసించు ప్రతివాడు నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" అని చెప్పాడు. తాను సిలువ మీద వ్రేలాడి ప్రాణం పెట్టుట వలన అందరూ సిలువ వైపు చూచి మరణమును తప్పించుకుని నిత్యజీవము పొందుతారు అని చెప్పాడు (యోహాను 3:14, 15)

**అన్వయింపు**: ఈ సంఘటన తెలుసుకొనిన తరువాత సిలువపై ప్రాణము పెట్టిన ప్రభువైన యేసును మనము గుర్తు చేసుకోవాలి. మన హృదయాలు పాపముతో నిండినవి అని మరిచిపోకూడదు. మన పాపములను కడిగివేయమని యేసును అడగకపోతే మనకు ఎటువంటి నిరీక్షణ ఉండదు. యేసు మాత్రమే పాపములనుండి మనలను వినిపించగలడు. ఆయన తన ప్రాణమును పెట్టుటకు సిలువ పైకి ఎత్తబడ్డాడు. మనము యేసువైపు చూచి జీవించాలి అని బైబిల్ మనకు బోధిస్తుంది. ఆయన మనలను రక్షించగలడు అని విశ్వసించాలి. ఆయన మాటలకు విధేయత చూపాలి. అప్పుడు మనము రక్షించబడి నిత్యజీవము పొందగలము.

**కంఠతవాక్యము**: తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16)

# ఇత్తడి సర్పము

**ఇశ్రాయేలీయులు సర్పం వైపు చూసినప్పుడు,**

**దేవుడు వారిని స్వస్థపరిచాడు. సంఖ్య 21**




# ఇత్తడి సర్పము

**ఇశ్రాయేలీయులు సర్పం వైపు చూసినప్పుడు,**

**దేవుడు వారిని స్వస్థపరిచాడు. సంఖ్య 21**



ఇక్కడ స్తంభాన్ని పిన్ను కొట్టండి. పాములాగా స్తంభం చుట్టూ పైపు క్లీనర్‌ను తిప్పండి.



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఛ | ప | య | శ | ఘ | భి | త | త | ఋ | త | త | భి | భ | ఘ | భి | ఛ | ర | ఆ |
| ఆ | శ | ఘ | ఆ | ఋ | త | ఏ | శ | ఛ | శ | శ | న | శిం | చు | ప | ఘ | ఢ | ఢ |
| ఏ | భి | ఏ | ఋ | ఘ | ప | య | భి | ఢ | ఢ | ర | ఘ | ఏ | శ | ఘ | భి | త | భ |
| ఏ | ని | ఋ | ర | ఏ | ఆ | త | ప | జీ | విం | చు | ని | త్య | మై | న | ఋ | ఛ | త |
| ఏ | రు | అ | గ్ని | వం | టి | య | భి | ఏ | ర | త | త | భి | ఢ | ఘ | ఘ | ఋ | ర |
| ఢ | త్సా | య | ఋ | ప | భి | ర | ర | ఢ | త | య | త | ఆ | ఏ | ఋ | భ | భి | ఋ |
| య | హా | ఏ | ప | ఋ | ఢ | ఏ | వి | లు | వ | లే | ని | ది | ర | త | ఋ | భ | ఢ |
| భ | ప | ఛ | ఋ | త | ఛ | భి | ఛ | ఛ | ఋ | ఘ | య | ప | త | త | భి | ఏ | ఋ |
| త | రి | ఆ | ఢ | భి | భి | య | ప | ర | ఏ | ఢ | ఋ | ఢ | ర | శ | య | భి | ప |
| ఏ | చిం | త | భ | ఘ | య | ప | ర | ఢ | త | ఋ | ఆ | ప | శ | ఘ | భి | ప | ఆ |
| ర | ది | ప | శో | ధిం | చు | త | భ | భ | ఋ | చూ | డం | డి | శ | య | భ | భి | ఛ |
| ప | శ | ఛ | య | ఘ | ప్ర | యా | ణం | ఆ | భ | ఘ | ర | ర | భ | య | భి | భ | త |
| ఘ | ఆ | శ | శ | శ | ఛ | ఆ | శ | భి | ఆ | భ | మా | ఛ | ఛ | ఛ | త | య | ఘ |
| భ | ర | ఋ | ఛ | భి | ఆ | ఋ | శ | న | మ్మం | డి | ట్లా | భ | ఢ | ఏ | ఘ | ఛ | ర |
| భి | భి | ఆ | ప | భ | త | ప | ర | ఛ | ప | భ | డం | శ | భ | ఋ | య | య | భి |
| ఘ | య | ఋ | భి | ఋ | ఋ | ర | ఢ | త | ఢ | ఆ | డి | శ | ఛ | భ | త | ఋ | త |
| ఋ | య | త | ఢ | త | ఏ | భి | ర | ఋ | ఢ | ఏ | భ | ఏ | ఆ | శ | త | య | భి |
| ఘ | శ | ఋ | భ | య | ఘ | త | ఏ | ఘ | ర | ఛ | ఘ | ఘ | శ | ఋ | ర | ఏ | ర |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. నిరుత్సాహపరిచింది
2. విలువ లేనిది
3. అగ్నివంటి
4. నమ్మండి
5. నిత్యమైన
6. శోధించు
7. నశించు
8. ప్రయాణం
9. మాట్లాడండి
10. చూడండి
11. జీవించు